# నవభూమి హైదరాబాద్

18 జనవరి,2025 శనివారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in




చేవెళ్లలో

# రైతు దీక్ష



## ❑ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్

**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి-** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి వ్యతిరేకంగా శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో రైతు దీక్ష ను బీఆర్ఎస్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు హాజరయ్యారు. రాష్ట్రంలోని ఐదు లక్షల ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 70 వేల రూపాయల కళ్యాణలక్ష్మీ తులం బంగారం బాకీ ఉన్నడని కేటీఆర్ విమర్శించారు. ఒక్కో రైతుకు ఎకరానికి 17500 రూపాయల రైతుబంధు పైసలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను తెలంగాణ ప్రజలు ఈ బాకీలు తీర్చామని డిమాండ్ చేయాలన్నారు.

**రైతు దీక్ష కార్యక్రమంలో కేటీఆర్ ప్రసంగం ముఖ్యాంశాలు:-**

కెసిఆర్ గారు తిరిగి ముఖ్యమంత్రి అయినంత గొప్పగా చేవెళ్లలో నాకు స్వాగతం పలికారు, తెలంగాణ మొత్తం ఉద్ధరించిన ఇక ఢిల్లీలో కూడా ఉద్ధరిస్తా. నా మాట నమ్మి ఢిల్లీలో కాంగ్రెస్కు అధికారం ఇవ్వండి అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో చెప్పడం పెద్ద జోక్ అవ్వకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా? గూట్ల రాయితీనోడు ఏట్లో రాయి తీస్తాడా? తెలంగాణను ఉద్ధరించనోడు ఢిల్లీల ఉద్ధరిస్తాడా? ముఖ్య మంత్రి అనే వ్యక్తి ఇన్ని అబద్దాలు చెప్పొచ్చా? ముఖ్యమంత్రి అబద్దాలు వింటున్న తెలంగాణ ఆడబిడ్డలు కోపానికొస్తున్నారు రుణమాఫీ చేస్తానని చేయలేదని చిన్నమ్మ అనే మహిళ రైతు తన ఆవేదనను నాతో చెప్పుకుంది 6 గ్యారంటీలు అన్నడు కాని అర గ్యారెంటీ మాత్రమే అమలైంది. ఫ్రీ బస్సు ఒక్కటే అమలైంది. తమ ఊరికి బస్సు రావడం లేదు. ఇంకా ఫ్రీ బస్సు ఎక్కడిది అని కొంతమంది మహిళలు అంటున్నారు జనాలు తిట్టే తిట్లు వింటే రేషమున్నోడు ఎవరైనా ఒక బకెట్ల నీళ్లు తెచ్చుకొని మునిగి సస్తారు కానీ రేవంత్ రెడ్డి కి సిగ్గు శరం లేదు ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెప్తాడు తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టం.తను ముఖ్యమంత్రి కాగానే రెండు లక్షల రుణమాఫీ ఫైల్ మీద సంతకం పెడతా అన్నాడు కానీ రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డి పల్లెలో కాని ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్ లోని ఒక్క ఊర్లో అయినా రైతులకు వంద శాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ముఖం మీదనే చెప్పిన. నా ఛాలెంజ్ కు రేవంత్ నుంచి సమాధానం రాలేదు. రాష్ట్రంలోని ఏ ఊర్లో అయినా ఏ నియోజకవర్గంలో అయినా రైతులు 100% రుణమాఫీ అయిందని చెప్తే మొత్తం బీఆర్ఎస్ పార్టీ నాయకులం రాజీనామా చేస్తాం. చారాణా కోడికి బారాణా మసాలా అన్నట్టు తెలంగాణలో రుణమాఫీ కాకున్నా ఢిల్లీకి పోయి రుణమాఫీ మొత్తం చేసిన అని రేవంత్ గప్పాలు కొడుతున్నాడు. భిక్షం వేసినట్టు కేసీఆర్ రైతుబంధు పదివేలు ఇస్తున్నడు నన్ను గెలిపిస్తే 15000 ఇస్తా అని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పిండు. కానీ సంవత్సరం దాటినంక కూడా రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎలక్షన్ల ముందు కేసీఆర్ గారు 7500 కోట్లు నిధులను రైతుబంధుకు ఇవ్వబోతే వాటిని ఇవ్వద్దు అని ఎలక్షన్ కమిషన్కు రేవంత్ రెడ్డి లెటర్ రాసిండు. కాంగ్రెస్ నాయకులు అడగడంతోనే మోడీ ఆపిండు. ఎలక్షన్లు అయిపోయినంక ఒక రూపాయి కూడా వెయ్యలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు నాట్లప్పుడు రైతులకు పైసలు పడేది కానీ రేవంత్ రెడ్డి వచ్చినంక ఓట్లప్పుడు మాత్రమే పైసలు పడుతున్నాయి. పార్లమెంటు ఓట్లప్పుడు మాత్రమే రైతులకు డబ్బులేసిండు. కానీ వానాకాలం పంటకు పడలేదు షాబాద్ రైతు దీక్ష ఆరంభం మాత్రమే. త్వరలోనే రాష్ట్రమంతటా రైతు దీక్ష సభలు పెడతాం, రైతులకు 10,000 కాదు 15000 ఇస్తానన్న రేవంత్ రెడ్డి జనవరి 26 నుంచి 12000 కాదు 15000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. వానకాలం నాటికి వేయాల్సిన రైతుబంధు పైసల్ని కూడా కూడా వేయాలి, ఎకరానికి 17500 రూపాయలను రాష్ట్రంలోని ఒక్కో రైతులకు రేవంత్ రెడ్డి బాకీ ఉన్నడు. రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎకరానికి బాకీ ఉన్న 17,500 రూపాయలు ఇవ్వమని గల్లా పట్టుకొని రైతులు అడగాలి. కాంగ్రెస్ అభయహస్తం ఇప్పుడు భస్మాసుర హస్తం అయింది. అన్న వస్త్రం కోసం పోతే ఉన్నవస్త్రం పోతుందని కేసీఆర్ గారు చిలక చెప్పినట్టు చెప్పిండు. రాష్ట్రంలో ఉన్న కోటి 60 లక్షల ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి నెలకు 2000 చొప్పున ఒక సంవత్సరంలోనే 30 వేల రూపాయలు బాకీ ఉన్నడు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు ముందు తమ 30 వేల రూపాయలు బాకీ తీర్చాలని ఆడబిడ్డలు అడగాలి. ఒక సంవత్సరంలో తెలంగాణలో దాదాపు 5 లక్షల పెళ్లిల్లు అయినయ్. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకడం లేదా? పెళ్లిళ్లు చేసుకున్న ఐదు లక్షల ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి తులం బంగారం అంటే దాదాపు 70 వేల రూపాయలు బాకీ ఉన్నాడు, రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు పచ్చి అబద్దాలకోరు రాష్ట్రంలో ఎవరిమీదైనా చీటింగ్ కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ , కాంగ్రెస్ నాయకుల మీదనే ఆడబిడ్డలు, రైతులు చీటింగ్ కేసు పెట్టాలి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సంకలో చేరిండు. చేవెళ్లలో త్వరలో ఉప ఎన్నిక రాబోతుంది. చేవెళ్ల ఒక్కటే కాదు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ త్వరలో ఎన్నికలు జరుగుతాయి. రైతు భరోసా ఇవ్వనందుకు, రుణమాఫీ అని మోసం చేసినందుకు, 2500 అని ఆడబిడ్డలను మోసం చేసినందుకు, ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు, భూములు ఇవ్వమన్న పాపానికి అన్యాయంగా లగచర్ల రైతులను జైల్లో వేసినందుకు, హీర్యా నాయక్ అనే రైతుకు గుండెపోటు వస్తే బేడీలు వేసి హాస్పటల్ తీసుక పోయినందుకు, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి. అవి అమలు చేసే వరకు మేము వెంటాడుతూనే ఉంటాం. రైతుల పక్షాన, వృద్ధుల పక్షాన, మహిళల పక్షాన, రేవంత్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం, 4000 ఇస్తానని వృద్ధులను రేవంత్ రెడ్డి మోసం చేసిండు. 4000 రెండు నెలలు 2000 ఆసరా పెన్షన్లను కూడా రేవంత్ రెడ్డి ఎగ్గొట్టిండు. కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్టు ఢిల్లీలో రేవంత్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటు, జనవరి 26 నుంచి రైతు బంధు 15000 ఇవ్వాలి. 22 లక్షల మంది కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇవ్వాలి, రైతు కూలీలకు నెలకు వెయ్యి చొప్పున సంవత్సరానికి ?12,000 బరాబర్ ఇవ్వాలి, అధికారంలోకి రాకముందు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ పని చేయాలి. రైతుకు కులం లేదు మతం లేదు, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీపును తెలంగాణ ప్రజలు చింతపండు చేస్తారు, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన టిఆర్ఎస్ నాయకులు రైతు దీక్షను బ్రహ్మాండంగా జరిపినందుకు అభినందనలు తెలుపుతున్నాను, 21 తారీకు నాడు నల్లగొండలో రైతు ధర్నా ఆ తర్వాత అన్ని జిల్లాల్లోనూ రైతు దీక్షలు జరుపుతాం

### ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం

# నిధులు ఖర్చు చేయాలి

## ❑ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి-** శాఖల వారీగా ప్రతినెలా ఖర్చు వివరాలు వెల్లడించాలి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రతి శాఖలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు సకాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెల రోజులకు ఒకసారి వెల్లడించాలని అధికారులను ఆదేశించారు. ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వినియోగించాలని కోరారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం చేస్తున్న వ్యయం ఆయా వర్గాల్లో ఆదాయం బాగా పెరిగేలా, ఆస్తులు మరింత సమర్థ వంతంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో ఈనెల 23న నిర్వహించబోయే సమావేశానికి రావాలని అధికారులను కోరారు. సబ్ ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖల అధికారులు రాబోయే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని ఆయా శాఖ అధికారులను ప్రశ్నించారు. బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలోను ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషా లో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అందుకు సంబంధించిన సంపూర్ణ సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అమలుకు సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను సమావేశాలు సంబంధిత అధికారులు ప్రదర్శించారు. సెస్ అధికారులు పరిశీలించిన అంశాలు, వారు పరిశీలించిన అంశాలపై అధికారులు సాధించిన ఫలితాలను డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఇకనుంచి సెస్ అధికారులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి వారితో తరచూ సమావేశం కావాలని సెస్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రయత్నం ద్వారా అడవులను సంరక్షించడంతోపాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు. మూసి పునర్జీవనం కార్యక్రమంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి వారికి వడ్డీ లేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు ఆయా వర్గాలకు అందించాలని సూచించారు. ఇందిర జల ప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సీ,ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఎస్టి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవభూమి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** హయత్ నగర్ సీఐ పలస నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర నవ భూమి క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ,సిఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఎల్లప్పుడూ విషయాలను ప్రజలకు తెలియపరుస్తూ కొనసాగుతున్న దినపత్రిక నవ భూమి అని కొనియాడారు, ప్రతి సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలు చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలకు అనగా పండుగలు తిధులు శుభకార్యాలను,చేయడానికి క్యాలెండర్ ద్వారా తారీకును నిర్ణయించుకునే,దిక్సూచిగా మనకు ఉపయోగపడుతుంది. ప్రతి ఇంటిలో క్యాలెండర్ ఉంటుంది అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి వెంకట్ రెడ్డి నవభూమి రిపోర్టర్ వేముల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సీనియర్ నాయకురాలు స్వరూప గౌడ్ జన్మదిన వేడుకలు

### వేడుకల్లో పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** బాలాజీ నగర్ డివిజన్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు స్వరూప గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను కలిశారు. అనంతరం ఆమె చేత కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, కర్కే పెంటయ్య, కుక్కల రమేష్, యుగేందర్, నరేందర్, నాగార్జున, సునీల్ యాదవ్, రాజేందర్, అస్లాం, ఇతర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడండి

### కాప్రా తహసీల్దార్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**కాప్రా,జనవరి17,(నవభూమి న్యూస్):** కాప్రా మండలం వంపుగూడ గ్రామంలోని సర్వేనెంబర్ 104 లో గల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు నకిలీ పత్రాలను సృష్టించి లేఅవుట్ గా చేసి అమాయక ప్రజలను విక్రయిస్తున్నారని, అదే భూమిలో అక్రమ కట్టడాలు జరుపుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వభూమిని ప్రరిరక్షించాలని కాప్రా మండల తహసీల్దార్ ని కోరారు. శుక్రవారం కాపా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ గతంలో స్థానిక గ్రామ ప్రజలు పలుమార్లు లిఖిత పూర్వకంగాను, వార్తాపత్రికల ద్వారా అప్పటి తహసీల్దార్ కు కూడా తెలిపామని, ఈ అక్రమంగా ప్రభుత్వ భూమి విషయమై సంబంధిత డాక్యుమెంట్స్ జతపరిచి కాప్రా ఎం ఆర్ ఓకి వినతి పత్రం రూపంలో అందించామని తెలిపారు. దీనిపై కాప్రా ఎంఆర్‌ఓ శ్రీమతి సుచరిత స్పందిస్తూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తప్పకుండా ప్రభుత్వభూమిని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, పి.బాబూరావ్, జి.సత్యనారాయణ, పి.సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో శతాధిక వృద్ధురాలి మృతి

**గార్ల, నవభూమి, జనవరి 17:** మండల కేంద్రమైన గార్ల రాతి స్తంభం బజారులో శుక్రవారం శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైన సీప జయలక్ష్మి (105) నేటి సాయంత్రం మృతి చెందింది. నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలిగిన జయలక్ష్మి పార్థివదేహాన్ని గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల మాజీ వైస్ ఎంపీపీ కట్టె బోయిన శ్రీనివాస్, సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, న్యూ డెమోక్రసి మండల జిల్లా నాయకుడు జడ సత్యనారాయణ, జడ ఐలమ్మ, తదితరులు నివాళులు అర్పించారు.

# కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా దోచుకున్నవి కక్కిస్తాం

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- 6 నెలలు చంచల్ గూడ జైల్‌లో ఉండటం ఖాయం
- మొదటి విచారణలోనే కేటీఆర్ కళ్ళల్లో భయం కనపడింది



**కూకట్ పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** కేటిఆర్ మున్సిపల్ మంత్రిగా దోచుకున్నవి అన్ని కక్కిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ముఖ్యమంత్రి ని లై డిటెక్టర్ పరీక్షకి సిద్ధమా అని సవాల్ విసరడం ఏమిటి కెటిఆర్ అని ప్రశ్నించారు. దానికి కేటీఆర్ కు అర్హత ఉందా అని నిలేశారు. శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగంతో పాటు సంధ్య రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటిఆర్ ఈడీ ఆఫీస్ నుండి బయటకు వచ్చి మీసాలు తిప్పుతున్నాడు, ముఖ్యమంత్రి ని లైవ్ డిటెక్టర్ టెస్ట్ చేయాలి అంటుండు, కేటీర్ వ్యాఖ్యలు చూస్తుంటే కామెడీ సీన్స్ గుర్తుకొస్తున్నాయని హేళన చేశారున. కేటీఆర్ మాట్లాడిన అబద్దాల మాటలను సెల్ఫోన్ ద్వారా మీడియా ముఖంగా వినిపించారు. ఈడీ, ఏసీబీ మొదటి విచారణలోనే కేటీఆర్ కళ్ళల్లో భయం కనపడింది, చిప్ప కూడు తప్పదన్నారు. నువ్వు ఈ డీ కార్యాలయం లోపల ఎంత భయపడ్డావో అందరికి అర్థం అవుతుందని అన్నారు. అవినీతే లేదంటాడు.. లొట్టపీసు కేసు అంటాడు. లొట్టపీసు కేసు అయితే నీకు ఎందుకు అంత భయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై 80 కేసులు ఉన్నవి, నీలాగా లొట్టపీసు కేసులు కాదన్నారు. వాటికీ ఏ రోజు ఆయన భయపడలేదని, దైర్యంగా ఎదుర్కోన్నారని తెలిపారు. కేటిఆర్ అబద్ధపు మాటలకి లై డిటెక్టర్లు పేలిపోయేలా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి ని లై డిటెక్టర్ కు రమ్మనే అర్హత కేటిఆర్ కు లేదని స్పష్టం చేశారు. 6 నెలలు చంచల్ గూడ జైల్ లో ఉండటం ఖాయమన్నారు. తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. అవినీతి పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కట్టారన్నారు. అతి చిన్న బీఆర్ఎస్ పార్టీకి అన్నికోట్ల పార్టీ ఫండ్ ఎక్కడిది కేటీర్ అని ప్రశ్నించారు

# యువత క్రీడలలో రాణించాలి

- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి
- కెపిహెచ్బి కాలనీలో తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**కూకట్‌పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** క్రీడలలో యువత రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కేపీహెచ్ బీ కల్చర్, వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ నిఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర ధారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,



కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, కొండల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, రేష్మ, నజీర్ బాయ్, కుమ్ము బాబూ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్‌ను అరెస్ట్ చెయ్యాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** సంక్రాంతి రోజు ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యం పై చేసిన వాఖ్యలనునిరసిస్తూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్, బీజేపీ నాయకత్వం వారు తరుచుగా రాజ్యాంగంపై,అంబేద్కర్ పై,ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యం పై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యం పై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందని,గతంలో జాతీయపతకాన్నిఎగురవెయ్యకుండా అవమానించారని ,మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారని దీనివెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడేమేనని అన్నారు. బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ గతంలో హిందూ అనే పదాన్ని వాడేదని కానీ నేడు సనాతన లేక మను ధర్మం అంటున్నారని అంటే వారికి హిందూ అనే పదం కూడా వాడరని ఎందుకంటే వారికి ఆ పదం పైన కూడా అభ్యన్తరకారమేనని అన్నారు. ఇది తెలియకుండా కింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి,కమ్మ, కాపు, వెలమ కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని కానీ నిజం తెలియడం కొద్ది రోజుల్లోనే తెలుసుకొని వారిని గద్దె దింపుతారని అన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్టించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం స్వాతంత్రం కోసం అమరులైనభగత్సింగ్, చంద్రశేఖర్, సుభాషచంద్ర బోస్,ఝాన్సీ లక్ష్మీబాయి,శివాజీ మహారాజ్ లాంటి లక్షలాది త్యాగాలను తక్కువ చెయ్యడేమానని అన్నారు. ఆర్ ఎస్ వైస్ స్వాతంత్ర్యం పూర్వమే ఆవిర్భావించినప్పటికీ వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా,బ్రిటీష్ వారు ఇచ్చే ఉద్యోగాలు తీసుకొని బ్రిటీష్ వారికి మద్దతు ఇచ్చిన చరిత్ర తప్ప వారికి స్వాతంత్ర్య సమరయోధులు లేరు ,ఇది ప్రజలకు తెలిసి చైతన్యవంతులైతే తమ మనుగడకు ప్రమాదమని గ్రహించి చిత్పన్న బ్రాహ్మణులు చేస్తున్న కుట్ర కాబట్టి బ్రాహ్మణ కుట్రలను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మరోసారి స్వాతంత్ర్యం పై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్ ను వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు హరినాథ్, సహాయకార్యదర్శిదుర్గయ్య,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,ఉపాధ్యక్షుడు రాములు,శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి,వెంకటేష్,నాయకులు ఇమామ్,సోమన్న,సామెల్,బాబు,అయోధ్య,యాదగిరి,ఆశప్ప, జంబూ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్సారీ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్ ఉప్పల్ సీజన్-1 ఫైనల్స్‌లో పాల్గొన్న రాగిడి లక్ష్మా రెడ్డి



**ఉప్పల్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** ఆన్సారీ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్ ఉప్పల్ సీజన్-1 ఫైనల్స్ లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్రెడ్డిఅనంతరం క్రీడా కారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఆయన ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎంఎం రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో మేలగాలని, క్రీడలను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం వలన శారీరక శ్రమతో పాటుగా మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడా స్పూర్తి తో గెలుపు ఓటములును సమానంగా స్వీకరించాలని సూచించారు.ట్రోఫీ విన్నర్ టీంకు విన్నర్ ట్రోఫీ 40వేల రూపాయలు అందచేశారు. రన్నర్ టీం టీంకు రన్నర్ ట్రోఫీ మరియు 20వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రఘుపతి రెడ్డి, మహేష్, ఉప్పల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు, ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, రంగ భాస్కర్, ప్రమోద్, శ్రీనివాస్, కృష్ణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర శ్రీ మహా గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- జనవరి 17:(నవభూమి ప్రతినిధి )** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తారమ్మ గుడిలో మహాగణపతిపూజలో పాల్గొన్నారు .అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, బాలరాజు, నరసింహ, జి నరసింహ, ఇంద్రసేన గుప్తా,సత్యయ్య, శంకర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి,పెంటారెడ్డి, బుచ్చిరెడ్డి , గౌరిశెట్టి శివ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..





# యూనివర్సిటీ క్యాంపస్ క్లీన్ కార్యక్రమం

- పాల్గొన్న వైస్ ఛాన్సలర్ వి. బాలకృష్ణారెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు
- పరిసరాల పరిశుభ్రతతోనే విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం
- విద్యార్థుల మధ్య సహకార భావం, సేవా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**కూకట్‌పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి జేఎన్టీయూహెచ్ క్యాంపస్ లోని పలు ప్రాంతాలలో శుక్రవారం క్లీన్ కార్యక్రమం పేరిట చెత్తా చెదారాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో తోటి ప్రొఫెసర్లు, వాలంటీర్లు తో కలసి వీసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉంటారని అన్నారు. ఈ నెల రెండవ విడత కార్యక్రమాన్ని బాలుర వసతి గృహంలో విజయవంతంగా జరిగింది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో దోహదపడతాయన్నారు. విద్యార్థుల మధ్య సహకార భావాన్ని, సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలియజేయాలని, వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటానని వీసీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, ఆరోగ్యం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంచడంపై విశ్వవిద్యాలయం దృష్టి సారించినట్లు అధికారులు తెలియజేశారు. జేఎన్‌టీయూహెచ్ భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు.









## ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ

# పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలు కై ఈ నెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరిగే అర్హుల ఎంపిక సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ లో జరుగుతున్న సర్వే కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని సర్వే జరుతున్న తీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. నిజమైన లబ్ధిదారులందరికి న్యాయం జరుగుతుందని, సర్వే కోసం వచ్చినా అధికారుల బృందానికి వాస్తవాలు చెబుతూ అన్ని వివరాలను అందించాలన్నారు. తప్పుడు సమాచారం ఇవ్వకూడదని, ఈ నెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయి అన్నారు. ఈ చక్కటి సదవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని, పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారన్నారు. ఈ చక్కటి అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్కరించేందుకు విధివిధానాలను ఖరారు చేసింది. కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎ.ఎం.సి కె.శ్రీనివాస్, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సి.ఓ ముస్తఫా, నాయకులు పాండుగౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, రవీందర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అందరు సమష్టిగా పని చేసి పార్టీని పటిష్ట పరచాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** భారతీయ జనతా పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా బాలనగర్ డివిజన్ నూతన అధ్యక్షునిగా డా. కిరణ్ ఏకగ్రీవంగా నియమితులైన సందర్భంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి సమిష్టిగా పనిచేసి పార్టీ మీపై పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని కాపాడుతూ, మీ యొక్క బాధ్యతను నిర్వర్తిస్తూ, పార్టీని పటిష్టంగా చేయాలన్నారు. రానున్న కాలం మనదేనని వడ్డేపల్లి రాజేశ్వరరావు డాక్టర్ కిరణ్‌ను సన్మానించి అభినందనలు తెలియజేస్తూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తూరి రమేష్, డివిజన్ మాజీ అధ్యక్షులుజి.రమేష్ డివిజన్ లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ కేంద్ర కేబినెట్ మంత్రి వర్యులు కీ.శే. ఎస్ .జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా శక్తి స్థల్ వద్ద కే ఎస్ ఆనందరావు నివాళులు






**ఖైరతాబాద్, జనవరి 16 (నవభూమి ప్రతినిధి)-** దివంగత కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి ఘాట్ నందు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే ఎస్ ఆనందరావు. కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రివర్యులు దివంగత కీ.శే ' జైపాల్ రెడ్డి' 83వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు పలువురు సీనియర్ నేతలు, నాయకులు ఐపీఎస్ ,ఐఏఎస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



ఐడల్ పవర్ కు సంబంధించిన పలు అంశాలపై ఢిల్లీలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్‌తో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

# కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

■ మంత్రి జూపల్లి కృష్ణారావు







**చిన్నంబావి జనవరి 17 నవభూమి ప్రతినిది-** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను జూపల్లి క్యాంపు ఆఫీస్ పెద్దదగడ దగర పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై వారి చేతుల మీదుగా లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులకు సంబంధించిన 6407424/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.అలాగే జనవరి 26 తారీఖున మిగతా నాలుగు పథకాలు అమలు చేసే క్రమంలో ఏమైన అవకతవకలు జరగకుండా చూడాలని రెవెన్యూ అధికారుల తీరుపై మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి జూపల్లి హెచ్చరించారు.ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులు ఎవరైనా ఉపేక్షించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి జూపల్లి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని ధర్నా

■ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని ధర్నా




**చిన్నంబావి జనవరి 17 నవభూమి ప్రతినిధి-** చిన్నంబావి సి పీ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు జరుగుతున్నాయి. మొదటి రోజు అనగా 25వ తేదీ నాడు గొప్ప బహిరంగ సభ జరుగుతుంది. ఈ బహిరంగ సభకు సిపిఎం పోలీస్ బ్యూరో సభ్యులు బృందాకరత్ మరియు బివి రాఘవులు గారు హాజరవుతున్నారు. తదనంతరము జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలో పాలక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చెయ్యాలని, భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు సమగ్రమైన కూలి చట్టం తీసుకొచ్చి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచుతూ జీవోలను రెగ్యులర్గా విడుదల చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకారంగా పెరుగుతున్న నిరుద్యోగులకు అనుగుణంగానే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ యొక్క మహాసభలు జరుగుతున్నాయి. కాబట్టి మొదటి రోజు జరిగే బహిరంగ సభకు రైతులు, కార్మికులు నిరుద్యోగులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎం. ఆంజనేయులు ఎం. ఆది సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, చిన్నంబావి మండల సిపిఎం కార్యదర్శి ఎం వెంకటేష్, చిన్నంబావి గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి ఎం వెంకటస్వామి, మరియు వెంకటయ్య ,బాలమ్మ తిరుపతయ్య బొజ్జన్న గోపాల్ శ్రీనివాసులు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

■ మేయర్ నీలా గోపాల్ రెడ్డి

■ పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం





**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన,కమీషనర్ సాబేర్ అలి ,ఎస్.ఈ సత్యనారాయణ ,ప్రగతి నగర్,బాచుపల్లి నిజాంపేట్ ప్రాంత సంబంధిత కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, నిజాంపేట్ ఆయా విభాగాల అధికారులతో కలిసి సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతి నగర్,బాచుపల్లి నిజాంపేట్ ఆయా డివిజన్ల పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన మౌలిక సదుపాయాలు, వసతులు,అవసరమైన నిధులు పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,వాటి పూర్తి వంటి కీలక అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ ప్రాంత సంబంధిత కార్పొరేటర్లు చిట్ల దివాకర్,వెంకటరామయ్య,శ్రీరాములు,ఇంద్రజిత్ రెడ్డి,సత్యవాణి,పైడి మాధవి,మెన్దెం సుజాత,లక్ష్మీ కుమారి, బాచుపల్లి ప్రాంత సంబంధిత గౌరవ కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్,విజయలక్ష్మి సుబ్బారావు,గాజుల సుజాత,ఆగం రాజు ముదిరాజ్,కోలన్ వీరేందర్ రెడ్డి,కాసాని సుధాకర్ముదిరాజ్,బాలాజీనాయక్,కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం,చంద్రగిరి జ్యోతి సతీష్,నిజాంపేట్ ప్రాంత సంబంధిత కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,మేకల వెంకటేష్,రవి కిరణ్,ఆవుల పావని జగన్ యాదవ్,రాజేశ్వరి వెంగయ్య చౌదరీ,జ్యోతి నరసింహ రెడ్డి,బొర్రా దేవీ చందు ముదిరాజ్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ ముదిరాజ్,ఏనుగుల అభిషేక్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ మేనేజర్ పవన్ కుమార్,ఆయా విభాగాల అధికారులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు

# ఫిలిం జర్నలిస్ట్ ప్రభు భార్య ఆత్మహత్య: కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభు డిమాండ్

**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి–** ఫిలిం జర్నలిస్ట్ ప్రభు భార్య ఆత్మహత్య కేసులను వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభు డిమాండ్ చేశారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన భార్య చనిపోయి దుర్గ మాధవి చనిపోయి 15 రోజులు అవుతున్న పోలీసులు ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని ఆరోపించారు స్వయానా తన తల్లి జముగాని వరలక్ష్మి తన అన్న జముగాని దుర్గాప్రసాద్ వదిన జముగాని అనురాధ స్వామి బంధు మన్యం ఆదినారాయణను పోలీసులు శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు తన భార్య సూసైడ్ చేసుకుంటే మాదాపూర్ పోలీసు స్వాధీనం చేసుకుని దుర్గం చెరువు నుండి స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి మార్చి తరలించారని ఈ విషయాన్ని జనవరి 4 మధ్యాహ్నం పంజాగుట్ట తెలుపగా వారు మాకు తెలియజేశారని ఆయన చెప్పారు సంఘటన జరిగి 15 రోజులు అవుతున్న ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దుర్గం చెరువు చుట్టుపక్కల సీసీ కెమెరా పనిచేయడం లేదని మాదాపూర్ పోలీస్ చెప్పడం ఆశ్చర్యం వేసిందని ఆయన తెలిపారు. ఈ కేసును త్వరగా దర్యాప్తు జరిపి దోషులను అరెస్ట్ చేయాలని ప్రభు కుమార్తె స్పందన డిమాండ్ చేశారు డబ్బు సమస్య తమకు లేదని తన తల్లి పట్ల అమ్మమ్మ వాళ్ళ బంధువులు నిర్లక్ష్యం చేశారని ఈ సూసైడ్ కు కారణం వారేని ఆరోపించారు పోలీసులు తమ కు గౌరవం అని తన తల్లి బాంగ్మూలం పరిశీలించి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు

# తెలంగాణ రాష్ట్ర జాన పదకళలు కళాకారుల అభివృద్ధి, నిధులతో తక్షణమే ఏర్పాటు చేయాలి



**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్ర జాన పదకళలు కళాకారుల అభివృద్ధి కార్పొరేషన్ 500,కోట్ల రూపాయ ల నిధులతో తక్షణమే ఏర్పాటు చేయాలి తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి జవ్వాజి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాన పదు ల పరిరక్షణ జేఏసీడిమాండ్, బిజెపి, జేఏసీ . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యం లో యూనివర్శిటీ ఆఫ్ హైద రాబాద్ లో ఈ నెల 23, 24 తేదీల్లో రెండు రోజలు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వ ర్యంలో జానపద ఉత్స వాలు జరుపు తున్నా రు తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పల్లె పాటలు, ప్రముఖ జాన పదాలు జానపద నృత్యాలను ప్రదర్శిస్తారు. ఈ అవకాశాన్ని తెలం గాణ కళాకారులు ఉప యోగించు కొని, తెలం గాణ రాష్ట్ర జాన పద రంగాభివృద్ధి , జాన ప ద కళాకారుల సంక్షే మం కోసం 500, కోట్ల రూపాయల బడ్జెట్ తో తెలంగాణ జానపద అభివృద్ధి కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చే యాలని డిమాండ్ ను పాలకుల దృష్టికి తెచ్చేం దుకు ఉద్యమిద్దాం ఆయన తెలిపారు

# 26 నుండి రైతులందరికీ రైతు భరోసా ఎకరాకు 6000 అందించనున్నాం

**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి–** గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలవర్గం ప్రమాణ ఉత్సవంలో ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించిన అతిథులు. పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, శ్రీహరి ముదిరాజ్, యాదయ్య, శంకర్, మాజీద్ హుస్సేన్, కౌసర్ మైనుద్దీన్. మహేందర్ రెడ్డి కామెంట్స్ : జనవరి 26 నుండి రైతులందరికీ రైతు భరోసా ఎకరాకు 6000 అందించనున్నాం. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు అందించబోతున్నాం. ప్రభుత్వంపై భారం ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం



# అనుమతి లేకుండా కొత్త సినిమాలను బస్సులు, లోకల్ కేబుల్ ఛానల్‌లో అక్రమంగా ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- రాష్ట్ర ఖజానా, నిర్మాతలకు, భారీ నష్టం కలుగుతుంది
- సినీ కార్మికులు, ఆర్టిస్టులు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంది
- పైరసీ భూతంపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం
- పైరసీకి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ప్రజలు సహకరించాలి
- తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు

**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి–** ఎలాంటి అనుమతి లేకుండా కొత్త సినిమాలను ప్రైవేటు, ప్రజా రవాణా వాహనాలు లోకల్ కేబుల్ చానల్స్ లో అక్రమంగా ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజా రవాణా వాహనాలు , లోకల్ చానల్స్‌లో తో పాటు ఆన్లైన్, సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ లలో ఎలాంటి అనుమతి లేకుండా చాలా సినిమాలు ప్రదర్శిస్తున్నారని తెలుగు ఫిలిం చాంబర్ దృష్టికి తీసుకు వచ్చిందని అయన పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల పైరసీ కాపీరైట్ కింద నేరంగా పరిగనిస్తామని స్పష్టం చేసారు. దీంతోపాటు సినిమాలు ప్రదర్శించడం వల్ల సినీ పరిశ్రమకు ఆర్థికంగా నష్టం వచ్చే ప్రమాదం ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాతోపాటు నిర్మాతలకు సైతం భారీ నష్టం కలగుతుంది అని పేర్కొన్నారు. అనుమతి లేకుండా సినిమాలు ప్రదర్శిస్తే ఈ విషయాలన్నింటినీ తీవ్రంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేయమని స్పష్టం చేశారు. ప్రజలకు వినోదాన్ని అందించే లక్ష్యంతో నిర్మాతలు, డైరెక్టర్లు సినిమాలను రూపొందించడానికి కోట్లాది రూపాయలను పెట్టుబడిగా పెడుతుంటారని తెలిపారు. అక్రమంగా సినిమాలను ప్రదర్శించడం వల్ల సినీ పరిశ్రమ ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సృజనాత్మకత దెబ్బ తింటుందని కోల్పోతుందని చెప్పారు. దీంతోపాటు కళామ తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వేలాదిమంది కార్మికులు, ఆర్టిస్టుల జీవన విధానం చిన్నభిన్నమవుతుందని పేర్కొన్నారు. వారు ఉపాధి కోల్పోయి రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ సినీ పరిశ్రమ సమగ్రతను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సినీ పరిశ్రమ దర్శకుల, నిర్మాత ల హక్కులను కాపాడేందుకు తమ శాఖ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఎక్కడైనా అనధికారికంగా సినిమాల ప్రదర్శనలు ఉంటే తక్షణమే నిలిపివేయాలని సూచించారు. లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సినిమా ల అవసరమైన ప్రదర్శన అనుమతుల కోసం సంబంధిత నిర్మాతలు అయిన మ్యాంగో, ఆదిత్య మూవీస్, శ్రీ బాలాజీ వీడియోస్ మొదలైన ఆధికృత సంస్థలను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సినిమా ప్రదర్శన లో భాగంగా న్యాయమైన పద్ధతులను ప్రోత్సహించేందుకు తాము ఎల్లప్పుడూ ముందు ఉంటాము అని అన్నారు . పైరసీకి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ప్రజలందరూ సహకరించాలని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోరారు. పైరసీని నిర్మూలించడానికి వినోద రంగ సినిమా పరిశ్రమ అభివృద్ధికి దోహదపడేందుకు అందరం కలిసి నడుద్దామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అన్నీ చర్యలు తీసు కుంటుంటుందని, పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తున్నదని చైర్మన్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# తొలి రోజునే కీలక ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి–** సింగపూర్ ఐటీఈతో స్కిల్ యూనివర్సిటీ ఎంవోయూ, నైపుణ్యాల అభివృద్ధికి పరస్పర సహకారం, ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు తొలిరోజునే విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా తెలంగాణ రైజింగ్ టీమ్ శుక్రవారం సింగపూర్ లో పర్యటించింది. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్ వీ ఎస్ఎస్ సుబ్బారావు ఈ టీమ్లో ఉన్నారు. తొలి రోజునే తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్ ను సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవెలప్ మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించింది. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందంచర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ,స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది

# జేఎన్టీయూ హెచ్‌లో ప్రైవేట్ కాలేజీల అసిస్టెంట్ ప్రొఫెసర్ రేటిఫికేషన్ ఇంటర్వ్యూలు





**కూకట్‌పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హైదరాబాదులో ప్రైవేట్ కాలేజీల అసిస్టెంట్ ప్రొఫెసర్ రేటిఫికేషన్ ఇంటర్వ్యూలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జేఎన్టీయూ హెచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి, రెజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు లు పాల్గొని పర్యావేక్షించారు. అనంతరం వీసీ, అఫిలియేషన్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. ఎస్. తారా కళ్యాణి, అటానమస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. రవీందర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ డా. బి. శ్వేత నిర్వహణలో కొనసాగుతున్న విధివిధానాలను, ప్రోగ్రామ్ నిర్వహణకు సంబంధించిన వివరాలను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులతో వీసీ ప్యానెల్ సభ్యుల సమక్షంలో వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆంగ్లభాష విభాగం, రసాయన శాస్త్ర విభాగం, గణిత శాస్త్ర విభాగానికి సంబంధించి అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల రాటిఫికేషన్ కోసం వచ్చిన అభ్యర్థులను వీసీ బాలకిష్టా రెడ్డి స్వయంగా ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూలు శుక్రవారం నుంచి 20 వ తేది వరకు జేఎన్టీయూ కొత్త అడ్మిషన్ బ్లాక్‌లో జరుగుతాయని జేఎన్టీయూ ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి తెలిపారు

# చిత్తారమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి



**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో ఈ నెల 19 తేదీ నుండి జరగబోయే శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర వేడుకల సందర్భంగా శాంతి భద్రతల పట్ల ఆలయానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులుఅడ్వైజర్స్ కలసి డీసీపీ,పోలీస్ సిబ్బందికి కోరారు. ఈ సమావేశంలో కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, అడ్వైజర్సపాల్గొన్నారు

# స్మశాన వాటిక కోసం చైర్మన్, కమిషనర్‌లకు వినతి

## కౌన్సిలర్ శ్రీమతి లక్ష్మీ వేణుగోపాల్



**నాగారం,జనవరి17,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ 4వ వార్డులో స్థానిక ప్రజల అవసరాన్ని గుర్తించి వారి సౌలభ్యం కోసం స్మశాన వాటిక ను ఏర్పాటు చేయాలని వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో కలిసి స్థానిక కౌన్సిలర్ శ్రీమతి లక్ష్మీ వేణుగోపాల్ శుక్రవారం నాగారం మున్సిపల్ కమిషనర్ కి, నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి, మధురానగర్ కాలనీ అధ్యక్షులు గణపురం శ్యాంసుందర్, నితిన్,జయ చందర్ గౌడ్,రామారావు, ఆంజనేయులు గౌడ్, జూలకంటి అశోక్, శ్రీనివాస్,రామచంద్ర రెడ్డి,అరుణ్, వివిధ కాలనీల ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వేలగొంతులు మహా ప్రదర్శనకు పెద్ద ఎత్తున తరలిరావాలి

- తరలిద్దాం..తరలి వెళ్దామ్ ఏబిసిడి వర్గీకరణకు మద్దతునిద్దాం
- బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక






**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)-** ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనకు బీసీ కవులు కళాకారులు రచయితలు మేధావులు వేలాదిగా తరలి రావాలని ప్రముఖ కవి గాయకులు దరువు అంజన్న పిలుపునిచ్చారు, జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి భాస్కరా చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దరువు అంజన్న , ప్రముఖ కవి గాయకులు మోహన్ బైరాగి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అమలు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారికంగా దీనిని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, ఎస్సీ వర్గీకరణ అనేది ప్రజాస్వామికమైనటువంటి హక్కుని మందకృష్ణ మాదిగ తన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చాలా గొప్పదని ఆయన కొనియాడారు, ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి మాట్లాడుతూ సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ అమలు చేయాలని కోరిందని కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని వెంటనే అధికారికంగా అమలు చేయాలని కోరారు, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ యాత్రను జిల్లాలలో మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు, తెలంగాణ ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి వందలాదిగా తరలి వస్తామని అన్నారు. ప్రజానాట్యమండలి కుద్బుల్లాపూర్ మండల అధ్యక్షులు దొరవి బాబు రావు వందన సమర్పణ చేయగా సిపిఐ కుద్బుల్లాపూర్ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాములు,ఏ.ఐ.టి.యు.సి మండల అధ్యక్షులు ఉజ్జినీ హరినాథ్ రావు,యువజన సమాఖ్య అధ్యక్షులు గోదా వెంకటేష్ యాదవ్,మహాజన వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర కన్వీనర్ డప్పు రామస్వామి,
తెలంగాణ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రవీణ్ యాదవ్ తదతరులు పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు

# ఫ్యాబ్రికేషన్ యాజమాని నుంచి కార్మికులకు రెండు నెలల వేతనం అందజేస్తాం

- బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు: రవిసింగ్



**కుత్బుల్లాపూర్- జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో భాష్ ఖాన్ ఫ్యాబ్రికేషన్ లో ప్రవీణ్, మున్న, ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల రెండు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం జూన్, జూలై," రెండు నెలల వేతనం 60,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాషను ఇంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు ప్రవీణ్, మున్న తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలుమార్లు చర్చించి కార్మికులు ఇద్దరికీ కలిపి మొత్తం రావాల్సిన వేతనం జూన్, జూలై రెండు నెలల వేతనం, 60,000, వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# పాతురి సుధాకర్ రెడ్డికి మాజీమంత్రి మల్లారెడ్డి భేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

**మేడ్చల్ -జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** మాజీ.మంత్రి స్థానిక మల్లారెడ్డి పాతూరి సుధాకర్ రెడ్డి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సందర్భంగా ఈరోజు పాతూరి సుధాకర్ రెడ్డి వారి నివాసానికి వచ్చి నైతిక మద్దతు ఇచ్చిన బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురలీధర్ గుప్త రాగం అర్జున్ హేమలత రెడ్డి ప్రేమ్ దాస్ కానుగంటి వంశీ గోలీకార్ మహేష్ వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి రోగులు ఆసుపత్రికి వచ్చేవారు ఇబ్బందులను ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిపై మీరు ఐదు నిమిషాలు అనేక అంశాలపై ప్రశ్నించారు మల్లారెడ్డి ని.మేడ్చల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్డేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశాను. సహనం కోల్పోయిన మంత్రి గాడుపు మాట్లలు మాట్లాడటంతో తప్పని పరిస్థితుల్లో ఎంపి మంత్రిగా మేడ్చల్ కు డిగ్రీ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజీ తదితర అభివృద్ధిపై ఏం చేయలేదని నిలదీయడం జరిగింది. దాంతో రెచ్చిపోయిన మల్లారెడ్డి ఒక ఎమ్మెల్యేగా ప్రజాప్రతినిధిగా ఉంటూ అలా సభ్య పదజాలంతో అహంకారం డబ్బు మదంతో తలకిక్కి మాట్లాడడాన్ని మాన మర్యాదలు మరచి ఇష్టం మాట్లాడడం సభ్యసమాజం మనమందరం సిగ్గుతో తలవంచుకోవాలి. గత 45 సంవత్సరాలుగా మేడ్చల్ జిల్లా సాధన ఉద్యమనీకి సారధ్యమ్ వహించి అన్ని రాజకీయ పార్టీలను సామాజిక సమస్యలను కలుపుకొని ఆరేడు సంవత్సరాల సుదీర్ కాలం పాటు దీక్షలు ధర్నాలు వస్తారోకోలు బందులతో అనేక ఉద్యమాలతో మేడ్చల్ జిల్లా సాధించిన మేడ్చల్ స్థానిక సీనియర్ నాయకుడు అనేక ప్రజా సమస్యలపై అధికార పార్టీల ప్రజా వ్యతిరేక పనులపై ప్రశ్నించిన స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే మాజీమంత్రి అసభ్య పదజాలంతో దూషించడం మేడ్చల్ని అవమానించడం తక్షణమే భేషరతుగా పాతూరి సుధాకర్ రెడ్డి కి మల్లారెడ్డి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు



# తూంకుంట మున్సిపాలిటీలో రేషన్ కార్డుల సర్వేను, పరిశీలించిన ఐఏఎస్ శశాంక, జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు





**శామీర్‌పేట, జనవరి 17 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట మున్సిపాలిటీలో చేపడుతున్న రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను ప్రభుత్వం ద్వారా నియమితులైన స్పెషల్ ఆఫీసర్ ఐఏఎస్ శశాంక, జిల్లా కలెక్టర్ గౌతం పోట్రుతో కలిసి పరిశీలించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ 3వ వార్డులో అధికారులు చేపడుతున్న సర్వేను పరిశీలించిన ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల సర్వేను సక్రమంగా నిర్వహించాలని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. వీరితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్, మేనేజర్ శ్రవణ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణపై సంబంధిత అధికారులనువివరాలు అడిగి తెలుసుకున్నారు.

# కెమికల్ ఫర్టిలైజర్స్ పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులకు ఎంపి ఈటల సన్మానం



**మేడ్చల్-నవభూమి:** ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి కెమికల్ ఫెర్టిలైజర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు. సాదర స్వాగతం పలికి సన్మాణించిన ఈటల రాజేందర్ దంపతులు.

# టేకులపల్లి మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన

**టేకులపల్లి జనవరి 17 నవభూమి ప్రతినిథి :** మండలంలోని గొల్లపల్లి, సులానగర్, ముత్యాలపాడు క్రాస్ రోడ్డు, కోయగూడెం, టేకులపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ సర్వే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే, రేషన్ కార్డుల సర్వేలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన శుక్రవారం పరిశీలించారు. కోయగుడెం గ్రామంలో రైతు పకీర మునగతోటను పరిశీలించారు. సులానగర్, ముత్యాలపాడు క్రాస్ రోడ్డు గ్రామాల నర్సరీలను సందర్శించారు. అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. టేకులపల్లి మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గడదాసు రవీంద్రా రావు, అదనపు కార్యక్రమ

# హామీలన్నీ బోగస్,రైతులను ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




**హైదరాబాద్, జనవరి 17, నవభూమి ప్రతినిధి-** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ,డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,మన్నె గోవర్ధన్ రెడ్డి ,రాంబాబు యాదవ్ ప్రెస్ మీట్ తెలంగాణ భవన్ ఎగవేతలు,కోతలు తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు.

జనవరి 26,రాజ్యాంగాన్ని అపహస్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

- తెలంగాణలో హామీలు అమలు చేయని ముఖ్యమంత్రి డిల్లీకి వెల్లి తెలంగాణలో హామీలు అమలు చేసే భాద్యను తాను తీసుకుంటాననటం రాజకీయాల్లో అత్యంత దిగజారుడు తనానికి నిదర్శనం..
- రాజ్యాంగం మీద ప్రమాణం చేసి 100రోజుల్లో హామీలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి అయ్యారు రేవంత్ రెడ్డి..
- హామీల అమలుపై దేవుళ్ళపై ఒట్లు వేసి ప్రజలతో పాటు దేవుళ్ళను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి..
- 100 రోజుల్లో కాదు 400 రోజులైనా హామీలను అమలు చేయకుండా రాజ్యాంగం అమల్లోకొచ్చిన జనవరి 26 న అమలు చేస్తామంటూ కళ్లబొల్లి మాటలు మాట్లాడుతూ ఆ రోజును అపవిత్రం చేస్తున్నాడు..
- 100 రోజుల్లో నెరవేరుస్తానన్న హామీలను ఎగవేసి పవిత్రమైన జనవరి 26 తేదిన అమలు చేస్తామని మాట మార్చడం రాజ్యాంగాన్ని అవమానపరచడంగానే బీఆర్ఎస్ బావిస్తుంది..
- రేవంత్ రెడ్డి పాలనలో రైతుల పరిస్థితి ఘోరంగా ఉంది,బోనస్ బోగస్ గా మారింది.ప్రతీ పంటకు బోనస్ అన్నారు.దాన్యానికి బోనస్ ఇస్తామని సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ను పరిమితం చేసారు..
- బోనస్ ఎగవేయాలనే ఉద్దేశ్యంతో దాన్యం అంతా ప్రైవేటు వ్యక్తుల చేతులకు వెల్లాక ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించింది..ఇది కుట్రపూరితంగా రైతులకు బోనస్ ఎగ్గోట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కారు ఎత్తుగడ వేసింది..
- 55 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని రిపోర్ట్ ఉన్న నేపద్యంలో ఆలస్యం చేసి 20 లక్షల టన్నులను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేయడం రైతులను మోసం చేసే కుట్రలో బాగంగానే బావించాల్సి ఉంటుంది.
- బోనస్ బోగస్ గా మారింది.ఇప్పటికి అదిక సంఖ్యలో రైతుల ఖాతాల్లో డబ్బు జమకాలేదు. లక్షన్నర మంది రైతులు 2 నెలలుగా బోనస్ కోసం అప్పుల పాలై ఎదురు చూస్తున్నారు..
- రైతులకు బోనస్ ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుంటే రైతులకు క్షమాపణ చెప్పి బోనస్ డబ్బులు విడుదల చేయాలని బీఆర్ ఎస్ డిమాండ్ చేస్తుంది.
- రైతాంగాన్ని అడుగడుగునా నయవంచన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.గ్రామాల్లో ఎక్కడా 50 శాతముకూడా రుణమాఫీ జరగలేదు..రైతుభరోసా పేరుతో రైతులకు ఇస్తామన్న సాయాన్ని తగ్గించి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం..
- ఇచ్చిన మాట ప్రకారం రెండు దఫాలుగా ఎగవేసిన ఎకరాకు 17500 రూపాయల రైతు భరోసాను తక్షణమే రైతులకు చెల్లించాలి..
- అవి చెల్లించక పోగా జనవరి 26 న 6 వేలు వేస్తామని తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ.
- ప్రకటన రూపంలో మీరు తప్పించుకున్న రేపు గ్రామాల్లో ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలను, గ్రాన,మండల నాయకులను ప్రజలు నిలదీస్తారని హెచ్చరిస్తున్నం.
- స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో పర్యటిస్తే ప్రజలు నిలదీస్తారనే భయంతో జనవరి 26 వేదికగా అన్ని హామీలు అమలు చేస్తామనే బోగస్ ప్రకటనకి తెరతీసింది కాంగ్రెస్ ప్రభుత్వం.
- స్థానిక సంస్థల ఎన్నికల వరకు ప్రజలను మభ్యపెట్టి మల్లీ గద్దెనెక్కాక హామీల ఎగవేత చేయాలని కాంగ్రెస్ బావిస్తుంది. రైతురుణమాఫీ, రైతు భరోసా, బోనస్ లు ఎలా బోగస్ గా మారాయో, స్థానిక ఎన్నికల తర్వాత అన్నీ బోగస్ గానే మారుతాయని తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్నాం.
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఎన్నికల మేనిఫేస్టోలో ప్రతీ వ్యవసాయ కూలికి 12000 రూపాయలు చెల్లిస్తామని మాట ఇచ్చారు,గద్దెనెక్కాక మాట మార్చారు.
- నాడు వ్యవసాయ కూలికి ఇస్తామని,నేడు జాబ్ కార్డు కలిగి ఉండి,20రోజులు పనిచేసిన వారికే ఇస్తామని కొర్రీలు పెడుతున్నారు.
- 58 లక్షల పై చిలుకు మందికి జాబ్ కార్డు కలిగి ఉంది.భూమిలేని వ్యవసాయ కూలిలు అంటూ,20 రోజు పని దినాలు చేసిన వారికే వేస్తమనటం హామీ ఎగవేతకు నిదర్శనంగా చెప్పవచ్చు..
- సన్న చిన్నకారు రైతులు ఎకరా,రెండెకరాలున్న రైతులూ ఉపాది హామీ పనికి వెల్లే వాల్లే,వారిని పరిగణలోకి తీసుకోకుండా కుట్ర చేస్తున్న కాంగ్రెస్ తీరును బీఆర్ఎస్ ఖండిస్తుంది..
- మున్సిపాలిటీల పరిదిలో ఉండే వ్యవసాయ కూలీలకు జాబ్ కార్డ్ లేవు.వారు అర్హులా..? కాదా..? కాంగ్రెస్ ప్రభుత్వం తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం.
- వరంగల్ జిల్లాలో 11 మండలాల్లో ప్రతీ మండలానికి ఒక గ్రామ పంచాయతీని తీసుకుని కాంగ్రెస్ నిబందనల ప్రకారం ఎంత మందికి రైతు కూలి పథకం వస్తుందో సర్వే నిర్వహించడం జరిగింది.
- 11 గ్రామాల్లో 5 వేల మందికి జాబ్ కార్డ్స్ ఉన్నాయి. భూమి లేని వారు 780 కుటుంబాలు,20 రోజుల పనిదినాలు పూర్తి చేసిన వారి సంఖ్య 331 గా ఉంది.దీని ప్రకారం భూమి లేకుండా,జాబ్ కార్డ్ కలిగి ఉండి,20 రోజుల పనిదినాలు పూర్తి చేసిన వారి శాతం 5.6% మాత్రమే.
- ఈ లెక్క ప్రకారం 3,27,700 మంది వరంగల్ జిల్లాలో రేవంత్ రెడ్డి చేసిన కుట్రలో బాగంగా కూలిలకు ఎగనామం పెడుతుంది..కేవలం 300 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని మమ అనిపించే కుట్ర చేస్తుంది రేవంత్ సర్కారు..
- ఇది పచ్చి మోసం,దగా,కుట్రగా బీఆర్ఎస్ అభివర్నిస్తుంది,దీనిపై మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చర్చించి జిల్లాల్లో కార్మిక విభాగం పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యచరణ ప్రకటిస్తాం..
- స్థానిక సంస్థలలో గట్టేక్కేందుకే కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తుంది..
-18 లక్షల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు.కులగణనకు ప్రజలు సహకరించలేదు..అనేక నిబందనలతో రేషన్ కార్డ్ ను తొలగించే ప్రయత్నం చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం..
- 18 లక్షల దరఖాస్తులు ఉంటే కాంగ్రెస్ తెచ్చిన నిబందనలతో కేవలం 3-4 లక్షల మందికే రేషన్ కార్డు పరిమితం చేసేలా కుట్రలు చేస్తున్నారు.
- రైతులను,రైతు కూలీలను నయవంచన చేసింది రేవంత్ సర్కారు. పత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలతో హామీలు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.గద్దెనెక్కక మాట తప్పింది.జనవరి 26 లాంటి పవిత్రమైన రోజులు అపవిత్రం చేసే కుట్ర కాంగ్రెస్ తలపెట్టింది.
- గ్రామాల్లో రైతులు,రైతు కూలీలు ఈ కుట్రపై చర్చ పెట్టాలి,ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.
- తెలంగాణలో ఒక పథకాన్ని సంపూర్ణంగా పూర్తి చేయని రేవంత్ రెడ్డి మహారాష్ట్ర కు వెల్లి అబద్దాలు చెబితె ప్రజలు బుద్ది చెప్పారు.డిల్లీలో కూడా రేపు ప్రజలు బుద్ధి చెబుతారు. - తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల కోసమే పథకాల డ్రామా..హామీల అమలులో కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు. ఎగవేతలు,కోతలు,మోసాలే కాంగ్రెస్ ఎజెండా. 100 % మందికి ఇస్తామని 3% మందికి కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలి. - గ్రామాల్లో రైతులు,ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలి,తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేస్తుంది.

# యువజనోద్యమాలతోనే సమాజ మార్పు

**ఖమ్మం నవభూమి జనవరి 17:** యువజనోద్యమాలతోనే సమాజంలో మార్పు వస్తుందని దేశ చరిత్రలో అఖిల భారత యువజన సమాఖ్య చేసిన ఉద్యమాలు అజరామరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువశక్తిని సద్వినియోగం చేసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని తద్వారా యువశక్తి నిర్వీర్యం అవుతుందని ఆయన అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రూపొందించిన 2025 క్యాలెండర్ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో కలిసి శుక్రవారం గిరిప్రసాద్ భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐవైఎఫ్ నిర్వహించిన పాత్ర చిరస్మరణీయమని స్వాతంత్ర్య అనంతరం యువజన హక్కుల కోసం, ఉపాధి కల్పన కోసం చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిందన్నారు. మతోన్మాదం పెచ్చరిల్లుతున్న వేళ సమాజాన్ని పెను ప్రమాదం నుంచి కాపాడాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని యువశక్తిని వినియోగించుకోలేని ఏ దేశం ముందుకు సాగలేదని ఈ చారిత్రక సత్యాన్ని భారతదేశ పాలకులు మరిచిపోవడం -శోచనీయమన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలని యువజనులకు సూచించారు.

# క్రిస్టియన్ కమ్యూనిటీ నిర్మాణానికి సహకరించాలి



**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్ క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు వంటి నిర్మాణ ఏర్పాట్లకు కృషి చేయగలరని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తగు పరిష్కారాలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సిసిడబ్ల్యూ ప్రెసిడెంట్ జాషువా పుచ్చకాయల, క్యుసిసిడబ్ల్యూఏ జనరల్ సెక్రటరీ అబ్రహం, జనరల్ సెక్రటరీ దేవరాజు, రమేష్నెహేమియ, జేమ్స్, నెహేమియ పాల్, దావీదు మహారాజ్, షాద్రక్, అనిల్ రాజా, ఆనంద్ ఇతర ముఖ్య సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్బంగా డీసీసీ అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ ఇంచార్జి



**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హాన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో 126 డివిజన్ జగద్గిరిగుట్ట అధ్యక్షులు గణేష్, యువజన సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవికాంత్ మృతి

## నివాళులు అర్పించిన ప్రొఫెసర్ వసుమతి, టిపియూఎస్ రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు ఎర్ర యాకన్న



**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** అనారోగ్యంతో మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవికాంత్ మృతి చెందిన సంఘటన కూకట్పల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామం బరంపురం నుండి కూకట్పల్లి జేఎన్టీయూలో బీటెక్ పూర్తిచేసుకుని ఎంటెక్ తో పాటు పీహెచ్డీ పూర్తిచేసుకుని మల్లారెడ్డి యూనివర్సిటీలో ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ రవి కాంత్ గత 15 రోజుల నుండి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న జేఎన్టిహెచ్ ఫారెన్ రిలేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వసుమతి తో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు ఎర్ర యాకన్న తోపాటు జెఎన్టియు హెచ్ పిహెచ్డి స్కాలర్స్ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శివకుమార్, రాందేవ్ రావ్ హస్పటల్ సీఈవో డాక్టర్ యోబు, పీహెచ్డీ స్కాలర్స్ సిద్ధార్థనవోదయ సిద్దు, భాస్కర్, రూప్ సింగ్తో పాటు పలువురు ప్రొఫెసర్లు, మిత్రులు పని రాజ్ ఆయన కుటుంబ సభ్యులకూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

## కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 17, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఫతేనగర్ కి చెందిన జేన జలంధర్ రూ.60,000 లు, అల్లాపూర్ కి చెందిన చెరుకూరి తేజేశ్వరరావు కి రూ.60,000 ల చెక్కులను శుక్రవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనంతరం లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మోయిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# 84వ ఇండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్లో ఫిష్ కోర్టు స్టాల్






**ఖైరతాబాద్, జనవరి 17 (నవభూమి ప్రతినిధి)-** 84వ ఇండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబ్యూషన్ - 2025 లో భాగంగా నాంపల్లి ఎగ్జిబ్యూషన్ గ్రౌండ్ లో తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ ఫిష్ ఫుడ్ కోర్ట్ ను ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఫుడ్ కోర్ట్ నిర్వహకులను అభినందిస్తూ.. పలు రకాల చేప వంటకాలను చైర్మన్ మెట్టు సాయికుమార్ గారు రుచి చూసి ఆశ్వాదించారు 20 రకాల ఫిష్ వంటకాల తయారీతో కూడిన ఫిష్ వంటకాలను నిర్వహకులు భోజన ప్రియులకు అందజేస్తున్నారని, చేప వంటకాలు తినడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని భోజన ప్రియులకు చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు

# రైతు భరోసాపై అధికారుల సర్వే

**కారేపల్లి,నవభూమి జనవరి17 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న అత్మీయ రైతు భరోసా పై అధికారులు సర్వేను ముమ్మరం చేశారు. రైతు భరోసాలో సాగుచేయని భూముల వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. శుక్రవారం కారేపల్లి మండలంలో ఎర్రబోడులో రైతు భరోసా సర్వేను డీఎల్పీవో రాంబాబు పరిశీలించారు. గ్రామకార్యదర్శిని సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేను పకడ్బంధిగా నిర్వహించాలని ఆదేశించారు. డీఎల్పీవో వెంట తహసీల్దార్ సంపత్కుమార్, ఎంపీడీవో సురేంధర్లు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్









**కుత్బుల్లాపూర్ - జనవరి 17:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈరోజు మా గురు స్వామి 108 రోజులు మాల ధరించి పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి భక్తుడు వెంకట్ రెడ్డి, ఖాదరయ్య గురు స్వాములు అయ్యప్ప స్వామి కి ఇష్టం అయినా ఇరుముడి కట్టుకుని అయ్యప్ప స్వామి దివ్యదర్శనానికి బయలుదేరుతున్న సందర్భంగా ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి ,మహేందర్ రెడ్డి మున్నా కమ్మెట కృష్ణ, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కోరుతూ వినతి

## జలమండలి ఎండి అశోక్ రెడ్డితో సమావేశమైన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**హైదరాబాద్, జనవరి 17,(నవభూమి న్యూస్):** ఖైరతాబాద్ లోని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఎండి అశోక్ రెడ్డి ని శుక్రవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తన చర్లపల్లి డివిజన్ లోని డెక్కన్ కాలనీ, నేతాజీ నగర్, గణేష్ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్ రెడ్డి నగర్, వి ఎన్ రెడ్డి నగర్, బి ఎన్ రెడ్డి, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, ఐజి కాలనీ, హనుమాన్ కాలనీ, చక్రీపురం, పలు కాలనీ లోని ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఎండి అశోక్ రెడ్డి చొరవతో ప్రివెంటింగ్ డీసెల్టింగ్ పనుల వలన యు జి డి పైపులోని మట్టి పొడుకలను ముందుగానే తొలగించి ప్రజలకు ఇబ్బంది కలకుండా చేస్తున్నందుకు, ప్రజా ప్రతినిధులకు భారం తగ్గించినందుకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు

